# ఆ ఒక్కటీ అడగక

ఎల్. ఆర్. స్వామి

"ఒస్తున్నా," ఇంటి లోపల నుంచి వచ్చిన ఆ గొంతు వినగానే నాకు ప్రాణం లేచి వచ్చింది.

ఒడ్డు కనబడక నడిసముద్రంలో అల్లాడిపోతున్న, నావికునికి తీరం కనబడినంత ఆనందం కలిగింది, ఆ ఇల్లు వెదికి, వెదికి అలసిపోయిన నాకు.

అవును - అది కవిత గొంతే!

నా మనస్సు కుదుటపడింది. మెట్లని ఆనుకొని వున్న పిట్టగోడకి జారబడి నిలబడ్డాను నీరసంగా.

చెప్పుకోవటానికే తప్ప అవసరానికి పనికిరాని చుట్టాలలాంటి వీధి దీపాలు వెలగకపోవటం వల్ల వీధి చీకటిగా వుంది. వార్థక్యంవల్ల చూపు మందగించిన నాకు ఊరంతా నల్లకంబళి పరచినట్టు తోచింది.

"మీరా అంకుల్!" తలుపు తీసిన కవిత కళ్ళు ఆశ్చర్యంతో వెలిగేయి. ఆ వెలుగుకి వీధిలోని చీకటి పొరలు కరిగిపోతున్నట్లు తోచింది నాకు.

"రండి అంకుల్, లోనికి రండి".

కవిత వెనుక అడుగులు వేశాను.

"ఉమ బాగుందా అంకుల్" కవిత ఆత్రుతగా అడిగింది. "ఆరు నెలలైనా అసలు కనబడనేలేదు."


ఉమ మా అమ్మాయి. చిన్ననాటి నుంచీ కవితకి స్నేహితురాలు. తనువులు వేరయినా ఒకే ప్రాణంగా బ్రతికారు, మొన్నటివరకూ, మొన్ననే - ఆరు నెలల క్రితమే - వివాహమయి ఈ ఊరు వచ్చింది కవిత.

"కూర్చోండి అంకుల్. ఇప్పుడే వస్తాను," సోఫా చూస్తూ అంది కవిత.

నేను కూర్చున్నాను. అటూ, ఇటూ చూశాను. చాలా అందంగా అమర్చి వుంది, ఆ గది. నేలంతా ఖరీదయిన తివాచీ పరిచి వుంది. ఖరీదయిన సోఫా సెట్టుకి ఇరువైపులా అమర్చిన టీపాయిలపైన కనబడిన జీవకళ వుట్టిపడే ప్లాస్టిక్ పూలు నేటి జీవితానికి ప్రతీకగా తోచింది నాకు.

ఆరు నెలల క్రితం ఇలా వుండేది కాదు, ఆ గది. అతి సాధారణమైన మధ్యతరగతి జీవితానికి ప్రతీకగా వుండేది. గది మధ్యన పురాతనమైన పడక కుర్చీ, గోడవారగా రెండు కర్ర కుర్చీలు వుండేవి.

"రండి మాస్టారు." పడక కుర్చీలో నడుం వాల్చిన, కవిత అత్తగారు నన్ను సాదరంగా ఆహ్వానించారు, ఆ రోజు. ఆవిడ నా సహాధ్యాపకురాలు. ఇరవై సంవత్సరాలు కలిసి పనిచేసి పదవీవిరమణ చేశాం. అయినా ఆవిడ ఇంటికి నేను వెళ్ళటం అదే ప్రథమం.



Prakash Rao.

"కూర్చోండి. శ్రమ తీసుకొని వచ్చారు చాలా సంతోషం."

"రావటం తప్పుతుందా మరి, పెద్దపని పెట్టారుకదండీ,". కండువాతో మొహం వత్తుకుంటూ అన్నాను నేను.

మంచి సంబంధం కావాలి అన్నారుగా?" కుర్చీలో కూర్చున్నాను.

"మంచి పిల్ల వుంది. నాకు ఆమె పుట్టినప్పటినుంచీ తెలుసు. మా అమ్మాయి



శివుడు "శ్మశానం"లోనే ఎందుకు సంచరిస్తాడు?

అక్కడ "వరాలు" కోరే వాళ్ళుండరని!

✣ ✣ ✣

మధ్య తరగతి కుటుంబీకుడు నిద్రపోతూ ఎప్పుడు ఉలిక్కిపడతాడు?

"కిరాణా షాపువాడు" కలలో కనబడినప్పుడు!

✣ ✣ ✣

"తిమింగిలాలు" ఎక్కడ ఉంటాయి?

ప్రభుత్వ శాఖల్లో!

✣ ✣ ✣

"ఆదర్శ సతి" "లక్షణం" ఏమిటి?

"భర్త" రాకుండానే మెక్కేసి పడుకునేది!

✣ ✣ ✣

ఎగిరెగిరి పడేది ఎవరు?

"ఏమీ రానివాడు"!

✣ ✣ ✣

రోగులకు అన్ని రకాల టెస్ట్‌లూ రాస్తారు. దేనికి?

"నిలువు దోపిడీ"కి!

✣ ✣ ✣

మన "కరెంట్ ట్రాన్స్‌ఫారమ్స్" దేనికి ప్రసిద్ధి?

ఫిరంగుల్లా ప్రేలిపోవడానికి!

✣ ✣ ✣

"ముందుచూపు" గల కొత్త నిర్మాత, తాను తీయబోయే చిత్రానికి ఏం "పేరు" పెడతాడు?

"చిప్పా-కర్రా"!

✣ ✣ ✣

"వికాస పత్రాలు" దేనికి?

"జీవితాలు" కొన్ని సంవత్సరాలు గడిచాక, వికసించటానికి!

✣ ✣ ✣

భర్త "కుక్కిన పేను"లా ఎప్పుడు పడి ఉంటాడూ?

భార్య "జీతం" మీద బ్రతుకుతున్నప్పుడు!

❃

స్నేహితురాలే."

"మీ అమ్మాయి స్నేహితురాలా! నేనేమో...

మా అమ్మాయి అనుకున్నారు కాబోలు. నిజమే! సాధారణంగా ఎవరయినా తన పిల్ల గురించే చెప్తారు, కానీ....

'చూడండి మాస్టారూ నాకు గానీ, మా అబ్బాయికిగానీ పెద్ద కోరికలేమీ లేవు." తన కొడుక్కి సంబంధాలు చూడమని చెప్తూ ఆవిడ పలికిన మాటలు గుర్తుకు వచ్చాయి.

"దేవుడి దయవల్ల వాడు బాగా సంపాదిస్తున్నాడు. వాడిని ఎగరేసుకుపోయే పిల్ల కాకపోతే చాలు."

కోడలి గురించి ఆవిడ కోరిక విన్న నాకు మా అమ్మాయి గురించి మాట్లాడాలని అనిపించలేదు. మా అమ్మాయి చాలా మొండిది. స్వార్థం ఎక్కువ. వేరింటికాపురం పెట్టేవాడైతే పెళ్ళిచేసుకుంటానని తేల్చి చెప్పేసింది కూడా.

కవిత అలా కాదు. ఉమ్మడి కుటుంబంలో పుట్టి పెరిగింది. పెద్దలంటే గౌరవము, తనవారంటే అనురాగం, ఆప్యాయత గలది. కవిత కోడలయితే ఆవిడకి ఏ సమస్యలూ వుండవు. అదేమాట చెప్పాను.

❋ ❋ ❋

"టీ తీసుకోండి అంకుల్" కవిత టీ కప్పుతో వచ్చింది.

టీ అందుకొని అటూ, ఇటూ చూశాను, కవిత అత్తగారు కనబడతారేమోనని.

లోపల అసలు అలికిడి లేదు. ఆవిడ లేరా? నేను వచ్చిందే ఆవిడ గురించి.

"ఏమిటంకుల్ అలా అటూ, ఇటూ చూస్తున్నారు?" కవిత అడిగింది. "ఏమిటీ గది ఇలా మారిపోయిందనా? ఈ గదేమిటి మొత్తం ఇల్లంతా మార్చిపారేశాను కదా?" కవిత గొంతులో కొంత విజయగర్వం ధ్వనించింది. "ఈ టి.వీ. చూడండి అంకుల్. ఇంత పెద్ద స్క్రీన్ చూశారా? ఇలాంటి టీ.వీ. ఈ వీధిలోనే ఎవరికీ లేదు. ఈ తివాచీ కూడా అంతే" కవిత కళ్ళల్లో ఆనందం వెల్లివిరిసింది.

నేనేమీ అనలేదు. కవిత అత్తగారేమైనా బయటకు వస్తారేమోనని చూస్తూ కూర్చున్నాను.

నా పక్కనే వచ్చి కూర్చుంది కవిత. తన భర్త గురించి, ఇంటిలో తను చేసిన మార్పుల గురించి కొనుక్కున్న వస్తువుల గురించీ, గొప్పగా మాట్లాడింది. చివరకు తను కిటికీలకు వేసిన తెరల గురించి, తను పెంచుతున్న కుక్కపిల్ల గురించీ కూడా మాట్లాడింది.

నేను ఆశ్చర్యంతో చిత్తయిపోయాను. ఆరు నెలల క్రితం వరకూ రోజంతా మా యింట్లోనే గడిపినా నాతోగానీ, మా ఆవిడతో గానీ పెదవి విప్పి మాట్లాడని కవితేనా ఇది, అని అనిపించింది.

మెడలో మూడు ముళ్ళూ పడగానే ఆడపిల్లలకు ఒక విధమైన ఆత్మస్థైర్యం పెరుగుతుందనేది నిజం కాబోలు!

"వెళ్ళి వస్తానమ్మా" మెల్లగా లేస్తూ అన్నాను.

"అప్పుడేనా..."

"అప్పుడే అంటావేంటి గంటకు పైగా మాట్లాడావు, నువ్వు" ముందుకు నడిచాను. తలుపు తెరిచింది, కవిత.

"చాలా సంతోషమమ్మా" గడప దాటుతూ అన్నాను నేను. నీ గురించి అన్నివిషయాలూ వివరంగా చెప్పావు. చివరకు నీ కుక్కపిల్ల గురించి కూడా మాట్లాడావుగానీ...

"గానీ..." కవిత నావైపు ప్రశ్నార్థకంగా చూసింది.

"నీ అత్తగారి గురించే..."

గట్టిగా నా మొహం మీదే తలుపు వేసింది కవిత. గుమ్మంలోని లైటు ఆపేసింది.

పెళ్ళయిన ఆడపిల్లతో ఏ విషయమైనా ప్రస్తావించవచ్చుగానీ అత్తగారి విషయం మాత్రం ప్రస్తావించకూడదనే లౌక్యం తెలియనందుకు నన్ను నేనే తిట్టుకొని నరసంగా మెట్లు దిగాను. కవిత పెంచిన పూలతోట వారగా బయటకు నడుస్తూ వుంటే ఉదయచంద్రుని, లాలనకి పులకించిపోయి, మురిసిపోతున్న పూలమొక్కలు నన్ను చూసి వెటకారంగా నవ్వాయి. ✱